# మాటలకందని భావం

**కె. మురళీకృష్ణ**

A అడల్ట్స్ ఓన్లీ కథ!

చల్లగాలి హాయిగా తగిలింది. కళ్లు మూసుకుని సీట్లో వెనక్కు వాలాడు భరత్.

సిమ్లా నుంచి కులూకి దూసుకుపోతోంది బస్సు. మెలికలు తిరిగే దారిలోని మలుపు మలుపులో ఆహ్లాదకరమైన దృశ్యాలు కనబడుతున్నాయి.

లోయనుండి ఆకాశాన్ని తాకేంత ఎత్తు ఎదిగిన వృక్షాలు ఆశ్చర్యం కలిగిస్తూంటే, దూరంగా సైనికులు బారులు తీరినట్టు ఎటు చూసినా గర్వంగా, నిశ్చలంగా నిలబడ్డ కొండలు ఆనందం కలిగిస్తున్నాయి.

కానీ ఆ ఆనందాన్ని పూర్తిగా అనుభవించలేకపోతున్నాడు భరత్.

అతని మనసులో సౌజన్యకు సంబంధించిన ఆలోచనలే తిరుగుతున్నాయి.

సౌజన్య అంటే భరత్‌కు ఇష్టం. తనంటే సౌజన్యకూ ఇష్టమని భరత్‌కు తెలుసు. కానీ వెనక్కు తిరిగి చూశాడు.

అందరిలో ఒంటరిగా వచ్చింది తనే.

మిత్రులంతా కలిసి తమ గర్ల్‌ఫ్రెండ్‌తో కులూ-మనాలి ట్రిప్‌కు పథకాలు వేశారు. తనూ సిద్ధమయ్యాడు.

కానీ సౌజన్య ఒప్పుకోలేదు.

సౌజన్య విషయంలో ఇదే అర్థం కావటం లేదు భరత్‌కు. చనువుగా ఉంటుంది. కానీ దగ్గరకు రానివ్వదు. తన మిత్రులంతా వాళ్ల వాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేస్తూంటే తనూ సౌజన్య మాత్రం గడ్డి పీకుతూ ఒకరివైపొకరు చూస్తూ కూచుంటారు.


అదేమిటంటే ''పార్కుకి వచ్చాను. సంతోషించు. నాకివన్నీ నచ్చవు'' అంటుంది ముఖం చిట్లించి.

ఆమె ముఖం చిట్లిస్తే భరత్‌కు ఊపిరి అందదు. అయినా ధైర్యం చేసి ఒక రోజు, ఆమె ముఖాన్ని తన వైపు తిప్పుకోబోయాడు.

ఆ స్పర్శ సుఖాన్ని అనుభవించనీయకుండా ఆమె ఎర్రబడ్డ కళ్లు భరత్‌ని కాల్చేశాయి.

'దూరమెందుకె చెలియ..' అని పాడి నవ్వించబోయాడు.

కానీ సౌజన్య అందుకు



అవకాశం ఇవ్వలేదు.

''ఇంకోసారి ఇటువంటి పిచ్చి వేషాలు వేస్తే నువ్వెవరో నేనెవరో'' అంది.

అందుకే భయం భయంగా అడిగాడు. ''ఫ్రెండ్సంతా కలిసి కులూమనాలి ప్రోగ్రాం వేశారు. వస్తావా?''

''రాను'' నిశ్చయంగా చెప్పింది.

''ఏం?''

''ఎందుకు రావాలి?''

''ఎంజాయ్ చేద్దాం. ఇద్దరమే హాయిగా సిమ్లా, కులు అందాలను అనుభవించవచ్చు''.

అతని వైపు తీక్షణంగా చూసింది సౌజన్య.

''దాన్లో ఎంజాయ్‌మెంట్ ఏముంది?''

భరత్‌కేమనాలో తోచలేదు.

''ఇద్దరం... ఒంటరిగా.. ఎటువంటి ఆంక్షలు, ఉద్విగ్నతలు లేకుండా..''

''ఎందుకులేవు, బోలెడన్ని ఉంటాయి. అదీ గాక పెళ్లికాకుండా నేనెక్కడికీ రాను'' భరత్‌కి కోపం ముంచుకొచ్చింది.

''అందరూ వస్తున్నారు కదా!''

''అందరితో నాకనవసరం నా పద్ధతి ఇదే. పెళ్లయిన తరువాత ఎంత తిరగాలనిపిస్తే అంత హాయిగా తిరగవచ్చు. అంతలోనే ఏదో తిరిగేసి, ఏదో అనుభవించేయాలని తొందర లేదు నాకు.''

తను కూడా మానేద్దామనుకున్నాడు భరత్. కానీ ఫ్రెండ్స్ బలవంతం చేశారు. బయలుదేరే ముందు సౌజన్యను కలిశాడు.

''మళ్లీ రెండు వారాలు కలవం'' ఆమె వైపు ఆర్తిగా చూస్తూ అన్నాడు.

సౌజన్య మనోహరంగా నవ్వింది.

''సౌజన్యా..'' అంటూ ఆమెని దగ్గరకి తీసుకోబోయాడు.

సౌజన్య అతడిని దూరం తోసింది.

''భరత్, ప్రేమ వేరు సెక్స్ వేరు. సెక్స్ కోసం ప్రేమనా, ప్రేమకోసం సెక్సా అన్నది నిర్ణయించుకో'' అంది.

అప్పటినుంచీ భరత్ మూడ్ పాడయిపోయింది.

సౌజన్య మాటలు మనసులో తిరుగుతున్నాయి. ప్రేమ వేరు సెక్స్ వేరు ఎలా అవుతుంది. ప్రేమను వ్యక్తపరిచే చర్య సెక్స్. సౌజన్య కాక మరో వ్యక్తిని చూసి తాను స్పందించగలడా?

బస్సు ఒక్క కుదుపుతో ఆగింది.

''టైరు పంచరయింది'' చెప్పాడు డ్రయివర్.

బస్సు ఓ లోయ మలుపు దగ్గర ఆగింది.

అందరూ దిగారు.

''భరత్ ఎంజాయ్'' అని బొటను వేలు చూపిస్తూ ఒకతను తన గర్ల్‌ఫ్రెండ్ చేయిపట్టుకుని దూరంగా వెళ్లాడు.

భరత్ గుండె మండింది.

రోడ్డును లోయనుండి వేరు చేస్తూ కట్టిన సిమెంటు చప్టామీద కూర్చుని లోయలోకి చూస్తూ వాక్‌మాన్‌లో పాటలు పెట్టాడు. అయితే పాటలు చెవిలో పెట్టుకోక బయటకే వినిపించేట్టు పెట్టుకున్నాడు.

ముకేష్ పాటలు మధురంగా వస్తున్నాయి.

గుండెలోతుల్లోని భావనలను వ్యక్తం చేస్తున్నాడు ముకేష్.

'హం ఛోడ్ చలేహై మహఫిల్‌కో.. యాదాయె కభీతో మత్‌రోనా'

'నేను నిన్ను వదలి వెళ్తున్నాను. జ్ఞాపకం వస్తే దుఃఖించకు' సౌజన్యకు తాను జ్ఞాపకం వస్తాడా?

ఎవరిని మరచిపోవాలనుకుంటామో వాళ్లే మనకు తప్పనిసరిగా జ్ఞాపకం వస్తుంటారు.

భరత్ కళ్లల్లో నీళ్లు నిలిచాయి.

బస్సు హార్న్ కొట్టారు.

వాక్‌మేన్ ఆపేసేలోగా మరోపాట ఆరంభమయింది. పాట వింటూనే వెనక్కు తిరిగాడు. అంత వరకూ అక్కడే ఉన్నట్టుంది ఓ అమ్మాయి, అతను వెనక్కి తిరగ్గానే గబగబా వెళ్లి బస్సెక్కింది. భరత్ ఆమెని సరిగ్గా గమనించలేదు.

పాట వింటూ బస్సెక్కి ఆమెకోసం బస్సంతా కలయచూశాడు.

బస్సులో ఇద్దరు కూచునే సీట్లొకవైపు ముగ్గురు కూచునే సీట్లొకవైపు ఉన్నాయి.

ముగ్గురు కూచునే సీట్లో చివరికి కూచున్నాడు భరత్. అతని ఫ్రెండు, మరో అమ్మాయి కిటికీ వైపు కూచున్నారు.

భరత్‌కు పక్కనే ఇద్దరు కూచునే సీట్లలో ఇద్దరమ్మాయిలు కూచుని ఉన్నారు. సీటు చివర, అంటే భరత్ పక్కన కూచున్న అమ్మాయికి పది, పన్నెండేళ్లకన్నా ఎక్కువ ఉండవు. ఆమె పక్కన, కిటికీ దగ్గర కూచున్న అమ్మాయి ముఖం మీద దుపట్టా వేసుకుని నిద్రపోతోంది.

'ఈమేనా తన వెనుక నుంచుని పాటలు విన్నది?'

భరత్ ఆమెని పరిశీలనగా చూశాడు.

'చిన్న పిల్లే' అనుకున్నాడు.

క్యాసెట్ అయిపోయింది. ఆపేసి కిటికీలోంచి బయటకు చూస్తూ కూచున్నాడు. కానీ ఎంత వద్దనుకున్నా కళ్లు ఆ అమ్మాయి వైపే వెళ్తున్నాయి.

ఇంతలో పక్కన కూచున్న పాప భరత్‌ని తట్టింది.

''దీదీ పాటలు పెట్టమంటోంది'' అంది.

భరత్ ఆ దీదీ వైపు చూశాడు. ఆమె ముఖం మీద నుంచి దుపట్టా తొలగించి భరత్‌వైపు చూసి, నవ్వి మళ్లీ దుపట్టా ముఖం మీద వేసేసుకుంది.

భరత్ కళ్ల ముందు మెరుపు మెరిసింది.

పర్వతాల కిటికీ తెరుచుకుని ఉషారాణి ఓసారి భూలోకం వైపు తొంగి చూసినట్టనిపించింది.

పచ్చటి ఆకుల నడుమ నుండి అందమైన పూమొగ్గ అలా బయటకు చూసి

## ఆటవిడుపు

**సినిమాల వెనుక సినిమాలు వచ్చేస్తే పిచ్చెక్కిపోతుంది. అందుకేనేమో బిజీ హీరోయిన్ శ్రీయ చిన్న ఆటవిడుపు వెదుక్కుంది. టాప్ హీరోలతో నటించి నటన పరంగా, గ్లామర్ పరంగా శభాష్ అన్పించుకున్న శ్రీయ ఇప్పుడు వీడియో ఆల్బమ్స్‌లో దర్శనమివ్వబోతోంది. జగ్జీత్‌సింగ్ పాడిన పాటల ఆల్బమ్‌లో ఆమె కన్పించనుంది. సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉండాలనో మరేదో గానీ శ్రీయ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం గురించి అంతా చర్చించుకుంటున్నారు. శ్రీయ మాత్రం అప్పుడప్పుడు ఇలా కన్పించడం చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. సినిమాలతో బిజీగా ఉండకుండా ఇలాంటి ఆల్బమ్స్‌లో కన్పిస్తుంటే మోనాటనీ ఉండదంటోంది.**



మళ్లీ ఆకుల చాటుకి వెళ్లినట్టనిపించింది.

భరత్ పాటలు పెట్టాడు.

'చందన్ స బదన్ చంచల్ చితవన్'

చందనం లాంటి శరీరం.

చంచలమైన చిత్తరువు.

మెల్లిగా చేసే నీ మందహాసం..నేను పిచ్చివాడిని అయితే దోషం నాదికాదు.

పాట అయిపోగానే రివైండ్ చేసి మళ్లీ పెట్టాడు.

అమ్మాయి దుపట్టా గాలికి కొద్దిగా తొలగింది. ఆమె ముఖం ఒకవైపు కనిపిస్తోంది.

భరత్ గుండె లయ తప్పింది. గుండెలు పిండేసే అందం. ఒక శిల్పి తన కళానైపుణ్యాన్నంతా ప్రదర్శించేందుకు జీవితాంతం శ్రమించి చెక్కిన పాల రాతి శిల్పంలా ఉంది.

ఆమె నుంచి కళ్లు తిప్పుకోలేకపోతున్నాడు.

మళ్లీ అదే పాట పెట్టాడు.

ఆమె కళ్లు తెరచి భరత్ వైపు చూసి నవ్వింది.

భరత్ శరీరం పులకరించింది.

ఆమె కళ్ల నుండి ఏదో సుమధురమైన భావన తన కళ్ల ద్వారా నరనరాన హాయిగా పాకుతున్న భావన కలిగింది.

మళ్లీ అదే పాట పెట్టాడు.

ఆమె పక్కన కూచున్న పాప చెవిలో ఏదో చెప్పింది.

ఆమె అలా వొంగటం ఓ గులాబీకొమ్మ వొంగినట్టుంది. ''వేరే పాట లేదా అని అడుగుతోంది అక్క'' భరత్ అంది పాప.

భరత్ నవ్వుతూ ఆ అమ్మాయి వైపు చూశాడు.

ఆమె భరత్ వైపు చూసి అల్లరిగా నవ్వింది.

వెన్నెల సర్వం ఆమె వదనంలో ఇమిడిపోయినట్టనిపించింది భరత్‌కు.

అది పగలని మరచిపోయాడు.

ఆమె కళ్లలో యవ్వనంతో నిండిన పూతోట లోని మాధుర్యం కనిపించింది.

'కభీ కభీ మెరె దిల్మె ఖయాల్ ఆతాహై' పాట మొదలయింది.

పాటలోని పదాలకనుగుణంగా ఆ అమ్మాయి పెదవులు కదపటం గమనించాడు భరత్.

ఆమె పెదవులు ఎర్రగా ఉన్నాయి.

వాటిని చూస్తూంటే అతని శరీరంలో విచిత్ర కంపనాలు కలుగుతున్నాయి. ఏదో తీయని ఉద్రేకం ప్రకంపనలు శరీరంలో హాయిగా కలుగుతున్నాయి.

'చాంద్ సీ మహబూబా హో మెరేకబ్'

నాకు జాబిల్లి వంటి ప్రేయసి కావాలని నేనెప్పుడు కోరుకున్నాను. నేను కోరుకున్నట్టే నువ్వున్నావు.

భరత్ ఆమె వైపే చూస్తున్నాడు.

ఆమె ముఖం మీద నుంచి దుపట్టా తీసేసింది. స్వెట్టర్ విప్పేసింది.

భరత్ నోరు తడారిపోయింది.

ఎంతో అందంగా ఉంది.

తెల్లటి శరీరంపై నీలిరంగు దుస్తులు..ఆమె అందాన్ని మరింత ప్రస్ఫుటం చేస్తున్నాయి.

అతని దృష్టి ఆమె శరీరంపై పడింది. దూరం నుంచి చూస్తూంటేనే ఎంతో మృదువుగా ఉందని తెలుస్తోంది.

ఆమె మృదువయిన శరీరాన్ని తాను కొనగోట స్పృశించగలిగితే? భరత్ మది అల్లకల్లోలంగా ఉంది. ఆనందాంబుధిలో హాయైన అలల అల్లకల్లోలం అది.

ఆమె భరత్ వైపు చూసి నవ్వుతూ దుపట్టాను మెడచుట్టూ వేసుకుంది.

నీలిరంగు దుపట్టాపై తెల్లటి చుక్కలు ఆమె మెడచుట్టూరా ఉండి ఆమె ముఖానికి వింత సొగసును ఆపాదించింది.

క్యాసెట్ అయిపోయింది.

ఆ అమ్మాయి భరత్ వైపు ప్రశ్నార్థకంగా చూసింది. 'అయిపోయాయా?' అని సౌంజ్ఞ చేసింది. ఆమె చేతి వ్రేళ్ల కదలికలు, ఆమె భంగిమ, ముఖంలోని భావాలు అద్భుతంగా అనిపించాయి.

భరత్‌కు ఆనందంతో నవ్వు అలలు అలలుగా వస్తోంది. హాయిగా నవ్వుతూ ఎగిరిపోవాలని ఉంది. ''శశీ..రఫీ రొమాంటిక్ సాంగ్స్ కాసెట్ ఇయ్యి'' అరిచాడు భరత్ ఆ అమ్మాయి వైపు చూస్తూ.

ఆమె తల తిప్పుకుని కిటికీలోంచి బయటకు చూడసాగింది.

భరత్‌కు ఆత్రంగా ఉంది. తనలో దాగి ఉన్న శృంగార భావనలన్నీ ఆమెకు తెలపాలని ఉంది.

తాను స్త్రీ అందాన్ని ఎంతగా పూజిస్తాడో, ఎలా ఆరాధిస్తాడో ఆమెకు తెలపాలని ఉంది.

ఆమె పాదాల వద్ద కూచుని ఆమె కళ్లల్లోకి చూస్తూ తన కలల ప్రపంచాన్ని ఆమె కళ్లలో దర్శించాలని ఉంది.

క్యాసెట్ అందింది.

'ఆప్‌కే హసీన్ రుఖ్ పె ఆజ్ నయానూర్ హై'

రఫీ స్వరం మంద్రంగా వినిపిస్తోంది. లయబద్ధంగా పియానో మ్రోగుతోంది.

'నీ వదనం పై నేడేదో వింత వెన్నెల మెరుస్తోంది. నా హృదయం చలిస్తే దోషం నాది కాదు' అంటున్నది రఫీ కాదు భరత్ హృదయం.

ఆమె విస్ఫారిత నేత్రాలతో భరత్ వైపు చూసింది.



తానా క్షణంలో చచ్చిపోతే చాలనిపించింది భరత్‌కు.

'చౌధవీక చాంద్ హో' పాట మొదలయింది.

నిజంగా, ఏ యువతికి కూడా ఇంతకన్నా అధికమైన పొగడ్త ఏ యువ హృదయం అందించలేదనిపించింది భరత్‌కు.

నిజంగా గురుదత్ ఎంత నిజాయితీగా వహీదాను ఆరాధించాడో ఆ పాటలో అణువణువూ ప్రతిఫలిస్తూంటుంది.

ఆ అమ్మాయి చెల్లెల్ని కిటికీ వైపు పంపి సీటు చివరకు వచ్చింది.

## కొత్త ఇమేజ్

**మిస్ యూనివర్స్ కిరీటం అలంకరించినప్పటి ఆనందానికి సమానంగా ఇప్పుడు అనుభూతి చెందుతోంది సుస్మితాసేన్. పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా 'సమయ్'లో నటించిన సుస్మిత ఇమేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. 'సమయ్ కమర్షియల్ సినిమా కాదు. అయితే భారతీయ ప్రేక్షకుల్ని అలరించే ఎలిమెంట్స్ ఇందులో ఎన్నో ఉన్నాయి. కొత్త సుస్మిత ఎలా ఉంటుందో ఇదో ఉదాహరణ. ప్రేక్షకుల అభిరుచులు మారుతున్నాయి. వారిని అలరించేందుకు కొత్త కొత్త పాత్రలు చేయాల్సిన అవసరం ప్రతి ఆర్టిస్ట్‌కీ ఉంటోంది' అంటోంది సుస్మిత. అన్నట్టు సుస్మిత ఈమధ్య తన కెరీర్ గురించి ఈటీసీ టీవీలో సుదీర్ఘంగా మాట్లాడింది.**

అంటే భరత్ పక్కకు వచ్చింది.

పాటను మళ్లీ పెట్టాడు. పాటతోపాటు 'హమ్' చేస్తూ ఆమె వైపు చూశాడు.

'నిజంగా ఈ అమ్మాయి వదనం కమలంలానే ఉంది' అనుకున్నాడు భరత్.

ఆమె భరత్‌కు దగ్గరగా జరిగింది పాట వింటున్నట్టుగా. భరత్‌లోని ఉద్విగ్నత ఉచ్ఛస్థాయి చేరుకుంది. ఉద్రేకం ఉప్పెన అయింది.

రక్తం గంగాప్రవాహమై ఉరకలేయసాగింది. తన తనువులోని అణువణువు ఆ అమ్మాయి సాన్నిహిత్యానికి పులకరించి పరవళ్లు తొక్కుతున్నట్టనిపించింది భరత్‌కు.

తాను మనిషి కాదు. తన శరీరం శరీరం కాదు.

'తానొక అనుభూతి. తన శరీరం ఆనంద సముద్రం' అనిపించింది భరత్‌కు.

ఆమె ముఖం భరత్‌కు దగ్గరగా ఉంది.

పాలసముద్రంలాంటి ఆమె వదనంలో ఎర్రటి పెదిమలపై చిరునవ్వు మెరుపు మెరిసినట్టు మెరిసింది.

ఆమె పెదిమలను అందుకోవాలన్న ఉద్రేకం బలంగా కలిగింది భరత్‌కు.

ఇంతలో ఆమె సున్నితంగా తాకీతాకనట్టు భరత్ చేతిని తన చేతితో స్పృశించింది.

భరత్ స్థాణువైపోయాడు. కదిలితే ఎక్కడ ఆనందం అదృశ్యమైపోతుందో అన్న భయంతో కదలటం లేదు.

ఎంత ఆనందం. ఎంత హాయి..ఎంత అద్భుతం!

చిరుగాలి తరగ స్పర్శకు ఆకులు పులకరించి గలగలమంటున్నాయి.

సూర్యకిరణ స్పర్శకు నీటి తరగలు ముత్యాలై మిలమిల మెరుస్తున్నాయి.

బస్సు ఆగింది.

ఆ అమ్మాయి లేచింది. ఎదురు సీట్లోంచి ఆమె తల్లిదండ్రులు కాబోలు హడావిడిగా లేచారు. సామాన్లు గబగబా దింపుతున్నారు. ఆ అమ్మాయి కూడా దిగిపోతోంది.

''ఎవరైనా ఆపండి. ఆమెను దిగనివ్వకండి'' అరవాలనుకున్నాడు భరత్. కానీ అతని నోట మాట రాలేదు.

'తుమ్‌నే కిసీకి జాన్‌కో జాతే హువె దేఖాహై' పాడుతున్నాడు రఫీ.

'మీరెవరి ప్రాణమైనా వెళ్లిపోవటం చూశారా. అదిగో నా ప్రాణం నన్ను వదలి వెళ్లిపోతోంది చూడండి'. భరత్ అలాగే కూర్చుండిపోయాడు.

ఆ అమ్మాయి దిగుతూ ఒక్కసారి భరత్‌వైపు చూసి నవ్వుతూ, దుపట్టాను క్రిందకు లాక్కుని వెళ్లిపోయింది.

భరత్ అలాగే కూర్చుండిపోయాడు.

ప్రపంచమంతా శూన్యం అనిపించింది. జీవితం వ్యర్థం అనిపించింది.

అంతలో సౌజన్య గుర్తుకు వచ్చింది. 'ఇదేమిటి? సౌజన్య తప్ప మరెవరినీ చూసి స్పందించటం అసంభవం అనుకున్న తాను ఊరు పేరు తెలియని అమ్మాయిని చూసి ఇలా ఎలా స్పందించగలిగాడు?



## ఎదురుచూపు

**శిల్పాశెట్టి కొత్త చిత్రం అంతటా చర్చనీయాంశం అవుతోంది. ఎందుకంటే ఒకసారి పేరు పెట్టి మళ్లీ మార్చిన సినిమాల గురించి అంతా చర్చించుకోవడం ఆనవాయితీ. శిల్పా కొత్త చిత్రం విషయంలో ఇప్పుడదే జరుగుతోంది. శిల్పాతో పాటూ సల్మాన్‌ఖాన్, అర్బాజ్‌ఖాన్ నటిస్తున్న ఈ చిత్రానికి 'సంఘూర్' అని పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరుని 'గార్వ్ ప్రైజ్ అండ్ ఆనర్'గా మార్చారు. అలాగే ఈ సినిమా కోసం నలుగురు కొత్త విలన్స్‌ని సెలెక్ట్ చేశారు కూడా. డిసెంబర్‌లో విడుదలకి సిద్ధం అవుతున్న ఈ చిత్రంలో ఇంకా ఏం మార్పులు చోటుచేసుకుంటాయోనని అంతా ఆసక్తిగా**

అంటే ఈ స్పందనలు స్వాభావికమా? యువతీ యువకులు సన్నిహితంగా ఉంటే తప్పనిసరిగా కలిగే భావనలా ఇవి?

ఇంత చంచలమా మానవ ప్రకృతి? సౌజన్య మాటలు గుర్తుకు వచ్చాయి. 'ప్రేమ వేరు సెక్స్ వేరు'. కానీ ఈ అమ్మాయిపట్ల తన భావనల్లో ప్రేమ లేదు.

సెక్స్ లేదు.

రెంటికీ అతీతమైన అనుభూతి అది.

ఇప్పుడు తనలో కలిగిన భావనలు ప్రేమకు సంబంధించినవా? సెక్స్‌కు సంబంధించినవా? లేక స్త్రీపురుషుల నడుమ ఈ రెంటికీ అతీతమైన భావనలు ఇంకా వేరే ఉన్నాయా? ఆలోచించసాగాడు భరత్. మాటలకందని భావం అది. ☆